## పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలి

**- వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి**

వికారాబాద్, మార్చి 27 : జిల్లాలో ప్రతి మున్సిపాలిటీ పరిధిలో, గ్రామాల్లో తాగు నీటి సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో ముందు కెళ్లాలని, అధికారులు సమన్వయంతో మంజూరైన ప్రతి పనిని గ్రౌండ్ అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశించారు. బుధవారం మిషన్ భగీరథ, అధికారులు , ఏఈలు ఎంపీడీవోలు , ఏంపీవో మున్సిపల్ కమిషనర్ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో మంజూరైన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటికి సంబంధించిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీటి సరఫరా అయ్యేవిధంగా చూడాల న్నారు. బోర్లు, చేతి పంపులు రిపేరు చేయాల్సిన పెండింగ్ పను లను పూర్తి చేసి ప్రతి రోజు రిపోర్ట్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో డీపీవో జయసుధ, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి కొరత రాకుండా చూడాలి

తాండూరు రూరల్, మార్చి 27 : వేసవిలో తాగు నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూడాలని డీపీవో సుధారాణి అన్నారు. బుధవారం తాండూరు మండలం, బెల్కటూర్, కరణ్‌కోట గ్రామాల్లో పర్యటించారు. పంచాయతీలోని రికార్డులను పరిశీలించడంతోపాటు ఆయా గ్రామాల్లో మంచినీటి వ్యవస్థ, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీటిని అందించాలని సూచించారు. వేసవిలో తాగునీటి కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత అధికా రులపై ఉందని పేర్కొన్నారు. పాడైపోయిన చేతి బోర్లకు మరమ్మతులు చేయించాలన్నారు. రోజూ సేకరించిన వ్యర్థలాలను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. గ్రామాలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. నీటి కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంపీడీవో రతన్‌సింగ్, పం చాయతీ కార్యదర్శులు ఆనంద్‌రావు తదితరులు ఉన్నారు.

**మిషన్ భగీరథ నీళ్లు అందేలా చూడాలి : డీపీవో సుధారాణి**



కరణ్‌కోటలో మంచినీటి ట్యాంకును పరిశీలిస్తున్న డీపీవో

## పంటలు ఎండిపోతున్నాయి..
# అన్నదాతలను ఆదుకోవాలి

**కులకచర్ల మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు**




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సత్యహరిశ్చంద్ర

కులకచర్ల, మార్చి 27: భూగర్భజలాలు అడుగంటి పోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని మండల సర్వసభ్య సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవా రం కులకచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సత్య హరిశ్చంద్ర అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వేసిన పంటలు ఎండిపోయి పశువులతో మేపుతున్నారని, రైతులను ఆదుకోవాలని మండల కోఆప్షన్ సభ్యుడు జుబేర్ సభ దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని తెలిపిన ప్రభుత్వం ఇప్పటికి ఎలాంటి చర్యలు చేపట్టిందో అధికారులు తెలియజేయాలన్నారు. దీనికి ఏఈవో స్పందిస్తూ తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని, ఆదేశాలు వస్తే గ్రామాల్లోకి వెళ్లి నష్టపరిహారాన్ని అంచనావేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు. ఎంపీపీ సత్యహరిశ్చంద్ర మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలన్నారు. సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందించాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. మండలానికి నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు మం జూరయ్యాయని ఐసీ డీఎస్ సూపర్ వైజర్ తెలిపారు. కులకచర్ల మండలంలో చాలా వరకు మినీ అంగన్ వాడీ కేంద్రాలు ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ అయ్యాయని ఆ కేంద్రాల్లో ఆయాలు కూడా ఖాళీలు ఉన్నాయని, పూర్తి వివరాలు ఎందుకు తమ కు తెలియ జేయడం లేదని తిర్మలాపూర్ ఎంపీటీసీ రాంలాల్ ఐసీడీస్ అధికారులను నిలదీశారు. వేసవి కాలం ఉన్నందున గ్రామా ల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండేం దుకు విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కులకచర్ల జడ్పీటీసీ రాందాస్‌నాయక్, వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ కనకం మొగులయ్య, తహసీల్దార్ ము రళీధర్, ఎంపీడీవో రామకృష్ణనాయక్, అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం..ఆపరేషన్‌కు 26మంది ఎంపిక



కులకచర్ల, మార్చి 27 : ఉచిత కంటి ఆపరేషన్లకు 26 మంది ఎంపికైనట్లు కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాధురి, సీహెచ్‌వో చంద్రప్రకాశ్, ఆప్తాల్మిక్ అధికారి జవహర్ తెలిపారు. బుధవారం కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 32 మందికి పరీక్షలు నిర్వహించగా 26 మంది కంటి శుక్లాలతో బాధపడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వీరికి హైదరాబాద్‌లోని పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయనున్నారు. మూడు రోజులు ఆస్పత్రిలోనే ఉంచుకొని కంటి అద్దాలు అందజేసి ప్రభుత్వ వాహనంలోనే తిరిగి కులకచర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో వదిలిపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ యాదమ్మ, విజయలక్ష్మి, ఏఎన్‌ఎం సుజాత, జంగమ్మ, ఫార్మా సిస్ట్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రం ప్రారంభం



కొడంగల్, మార్చి 27ః కొడంగల్ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడి అమ్మమ్మ పార్వతమ్మ దేశ్‌ముఖ్ జ్ఞాపకార్థం ప్రతి ఏటా మాదిరిగా అంబలి కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. అంబలితో కడుపు నిండటంతో పాటు ఆరోగ్యం, చల్లదనం చేకూరుతుందనితెలిపారు.అలాగే దూర ప్రాంతాల నుంచి సంతకు వచ్చే వారికి అంబలి కేంద్రం ఉపశమనాన్ని అందిస్తుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌తో పాటు కేవీ రాజేందర్, జయతీర్థాచారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీకి జైలు శిక్ష, జరిమానా

పరిగి, మార్చి 27: అంగన్‌వాడీ టీచర్‌ను దుర్భాషలాడడంతోపాటు ఆమెను గదిలోకి నెట్టడం, లైంగికంగా వేధించిన కేసుకు సంబంధించి పరిగి మాజీ జడ్పీటీసీ సయ్యద్‌పల్లి బాబయ్యకు పరిగి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప 6 నెలలు జైలుశిక్షతోపాటు రూ.10వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పారు. పరిగి ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం 2016 జూన్ 24వ తేదీ మధ్యాహ్నం 2 గంటల సమయంలో పరిగిలోని బహార్‌పేట్ హనుమాన్ దేవాలయంలో గల అంగన్‌వాడీ సెంటర్‌కు పరిగిలోని మున్నూరువాడకు చెందిన సయ్యద్‌పల్లి బాబయ్య వచ్చి తనను పట్టుకొని గదిలోకి నెట్టాడని, లైంగికంగా వేధించాడని అంగన్‌వాడీ కార్యకర్త కట్టా వెంకటమ్మ పరిగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతలోనే భజన పంతులు రావడంతో బాబయ్య అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు అప్పటి ఎస్ఐ వై.నాగేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వాదోపవాదాలు పూర్త యిన తర్వాత పరిగి మాజీ జడ్పీటీసీ సయ్యద్‌పల్లి బాబయ్యకు 6 నెలలు జైలుశిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ పరిగి జూనియర్ సివిల్ జడ్జి నాగుల శిల్ప తీర్పు చెప్పారు. ఈ కేసును ఏపీపీవో దీపారాణి వాదించారు.




వికారాబాద్, మార్చి 27: మహిళలు అభివృద్ధి చెందాలన్నదే బీజేపీ లక్ష్యమని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి సంగీతా రెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ లోని ఓల్డ్ గుంజ్ ప్రాంతంలో ఉన్న రుద్రమదేవి సంస్థలో మహిళలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించిందని తెలిపారు. ఈ వృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని సూచించారు.

## నేడు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

పెద్దేముల్, మార్చి 27 : మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఉదయం 11 గంటలకు సహకార సంఘ కార్యాలయ ఆవరణలో చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎండీ.అరుణ్‌కుమార్, సొసైటీ మేనేజర్ మురళీగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో అర్థ వార్షిక జమా ఖర్చుల పట్టిక పరిశీలన, 2023-24 ఆస్తి అప్పుల పట్టిక, 2024-25 సంవత్సరపు అంచనా బడ్జెట్, 2023-24 సంవత్సరపు లెక్కల ఆడిట్ చేయించుట, అర్హతగల రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఇచ్చుట,సంఘం యొక్క ఇన్‌కంట్యాక్స్ రిటర్న్ ఫైలు చేయించుట,తదితర అంశాలను చర్చించనున్నారు. సభ్యులందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఉచిత మెడికల్ క్యాంపునకు అనూహ్య స్పందన



కులకచర్ల, మార్చి 27 : మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. అన్నసారం శ్రీశైలం, పందుల బుగ్గయ్య, జెట్టూరి గోవర్ధన్, నాగముల్ల అంజి, కోమటి నర్సింహులు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. వికారాబాద్ మహావీర్ ఆస్పత్రికి చెందిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మహావీర్ ఆస్పత్రికి చెందిన 30 మంది వైద్యులు 328 మందికి ఉచితంగా చికిత్సలు నిర్వహించి మందులు అందజేశారు. బీపీ, షుగర్, ఈసీజీ టెస్ట్‌లను కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహావీర్ ఆస్పత్రి వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 2 న మండల సమావేశం

పరిగి, మార్చి 27: పరిగి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 2వ తేదీన ఉదయం 11 గంటలకు పరిగి మండల పరిషత్ కార్యా లయంలోని సమావేశపు హాలులో జరుగుతుందని ఎంపీడీవో కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎంపీపీ కరణం అరవింద రావు అధ్యక్షతన జరిగే ఈసమావేశానికి వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికా రులు హాజరుకావాలని కోరారు.

## వ్యక్తి మృతదేహం లభ్యం

యాలాల,మార్చి27: మండల పరిధిలోని కోకట్ వాగు చెక్‌డ్యాం సమీపంలో నీటిలో తెలుతూ వ్యకి మృతదేహం కనిపించిందని బుధ వారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడు నలుపు రంగు టీషర్టు, ఖాకీ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. వయస్సు సుమారు 35 నుంచి 45 ఏండ్లు ఉంటుందని భావిస్తు న్నారు. ఆచూకీ తెలిసిన వ్యక్తులు 8712670054 కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరా రు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

పెద్దేముల్, మార్చి 27 : మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులో అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కె.గిరి తెలిపారు తగు చర్యలకు స్థానిక మండల తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఆయన వివరించారు.

# టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

- నిరుద్యోగులపై భారం మోపొద్దని బీఆర్‌ఎస్వీ నాయకుల విజ్ఞప్తి
- బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 27: రాష్ట్రంలో నిర్వహిస్తున్న టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు టెట్ సూపరింటెండెంట్ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం జంగయ్య మాట్లాడుతూ అధిక ఫీజుతో నిరుపేద అభ్యర్థులపై పెనుభారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టెట్ ఫీజు ఒక పేపర్‌కు రూ.200, రెండు పేపర్లకు రూ.300 చొప్పున ఉండేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఒక పేపర్‌కు రూ.1000, రెండు పేపర్లకు రూ.2000కు పెంచడంతో నిరుద్యోగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికే కోచింగ్, శిక్షణ, హాస్టల్ ఫీజులకే వేలకు వేలు ఖర్చు పెడుతున్న అభ్యర్థులకు ఇది మరింత భారంగా మారనుందని అన్నారు. ఎన్నికలకు ముందు నిరుద్యోగుల నుంచి ఎటువంటి ఫీజులు వసూలు చేయబోమని హామీ ఇచ్చి, ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు. తక్షణమే ఫీజును తగ్గించాలని కోరారు. లేనిపక్షంలో విద్యార్థి, నిరుద్యోగులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ నాయకులు నాగేందర్, అవినాశ్, శ్రీకాంత్, రాకేశ్, క్రాంతి, జాన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

**టెట్ అర్హత ఫీజును తగ్గించాలి: బీసీ విద్యార్థి సంఘం**

ఉస్మానియా యూనివర్సిటీ: టెట్ అర్హత పరీక్షా ఫీజును తగ్గించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బొల్లెపల్లి స్వామిగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి వినతిపత్రం అందజేశారు. ఫీజు పెంపుతో నిరుద్యోగులపై ఆర్థికంగా పెనుభారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే పాఠశాల కమిషనర్, డైరెక్టర్ దేవసేనకు ఫోన్ చేసి మాట్లాడి ఫీజును తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుద్యోగులకు అన్యాయం జరగకుండా చూస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు స్వామిగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సురేశ్, రాజేందర్, పండరి, బద్రి, రాజశేఖర్, మహేశ్, పవన్, కిరణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి



కాటేదాన్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో రాసిన లేఖ కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించి అన్ని రంగాల కార్మికులను ఆదుకోవాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చిన వినతిపత్రాన్ని కరపత్రం రూపంలో బుధవారం విడుదల చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి అధ్యక్షతన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కాటేదాన్ ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.చంద్రమోహన్ హాజరై కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక పాలసీని ప్రకటించాలని, ప్రజా పాలనలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి కొత్తగా ప్రభుత్వం ఏర్పడగానే లేఖ అందించామన్నారు. అధికారంలోకి వచ్చి 100 రోజులైనా రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, బిసా సాయి బాబు, అల్వాల రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై
# అధికారుల కొరడా

- సర్కారు భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి



వట్టినాగులపల్లిలో జేసీబీతో అక్రమ నిర్మాణాలను కూల్చివేయిస్తున్న అధికారులు

మణికొండ, మార్చి 27: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని గండిపేట తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పుప్పాలగూడ గ్రామ సర్వే నం.290లో ప్రభుత్వ భూమిలో అక్రమంగా వెలిసిన నాలుగు నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆయన కూల్చివేశారు. విలువైన సర్కార్ భూముల్లో కొంత మంది రాజకీయ నాయకుల అండ దండలను చూసుకొని గత కొన్ని రోజులుగా గండిపేట మండలంలో రెచ్చిపోతున్నారన్నారు. పుప్పాలగూడ గ్రామ పరిధిలోని సర్వే నం. 290లో గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను బుధవారం పరిశీలించి కూల్చివేశారు. అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను గతంలో రెవెన్యూ కార్యాలయానికి పిలిచి వివరాలు తెలిపినా బేఖాతరు చేస్తూ రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారన్నారు. ఇలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. అదే విధంగా మండల పరిధిలోని బండ్లగూడ, కిస్మత్‌పూర్, హైదర్షాకోట్, నార్సింగి, వట్టినాగులపల్లి, ఖానాపూర్ తదితర గ్రామాల్లో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను గుర్తించి తక్షణమే కూల్చివేస్తామని తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ నిర్మాణాల కూల్చివేతలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సురేశ్, విక్రంరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Badepally Village కి చెందిన Gunda Ramesh Yadav S/o Gunda Narayana Yadav, aged 52 years, Occ: Business, R/o H.No.7-109, Old bazaar, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., - **Applicant/ borrower.Property holder,** Gunda Aruna Yadav W/o Gunda Ramesh Yadav, aged 47 years, Occ: House wife, R/o H.No.7-109, Old bazaar, Badepally Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Co-applicant/ Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, అక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన అక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house plot No.10/Part total extent 70 Sq.yards, in Sy.No.266 LP No. 152/06/HRO/H2 situated within the limits of Farooqnagar Shadnagar Village & Mandal, Ranga Reddy Dist., **Bounded by: East :** Land of others, **West:** 33Ft. Road, **North:** Plot No.11, **South:** Remaining part of plot No.10

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Pochammagadda కి చెందిన Nainala Manasa W/o Nainala Shiva Prasad, aged 33 years, Occ: House hold, R/o H.No.1-129/1, Pochammagadda, Shamshabad, R.R. Dist., **- Applicant/ borrower.** Smt. M. Bharathamma W/o M. Sattaiah, aged 62 years, Occ: House hold, R/o Shamshabad, R.R. Dist., **Co-applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, అక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన అక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house No.2-217 (Old dilapidated house) over plot No.35 in Sy. No.144 total extent 103.36 Sq.Yards, situated at Pochammagadda Weaker section colony, Shamshabad Village & Mandal, Ranga Reddy Dist., **Bounded by: East :** 16 ft. Road, **West:** Plot No.36, **North:** 16 ft. Road, **South:** H.No.2-212.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Veljarla Village కి చెందిన D. Venkatesh S/o D. Pentaiah, aged 41 years, Occ: Business, R/o H.No.1-61, Veljarla Village, Farooqnagar Mandal, R.R. Dist.,- **Applicant/ borrower.** D. Lavanya W/o D. Venkatesh, aged 36 years, Occ: Agriculture, R/o H.No.1-61, Veljarla Village, Farooqnagar Mandal, R.R. Dist, **Co-applicant / Property holder,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, అక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన అక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house open plot total extent 224 Sq.yards, (187.29 Sq.meters) in Sy.No. 211/AA, situated within the limits of Veljarla-II, Gram Panchayath, Farooqnagar Mandal, Ranga Reddy Dist., **Bounded by: East :** House of M. Shivaneela Sy.No.211, **West:** House of P. Shankaraiah Goud Sy.No.211, **North:** Kothapet Road, **South:** Road.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Burgula Village కి చెందిన Meghavath Deepla S/o Meghavath Ganya, aged 40 years, Occ: Agriculture, R/o H.No.9-58, Muchemguda Thanda, H/o Burgula Village, Farooqnagar Mandal, R.R. Dist., **- Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, అక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన అక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house open plot total extent 605 Sq.yards, in Sy.No. 221/EE, situated within the limits of Burgula Village, Farooqnagar Mandal, R.R. Dist., **Bounded by: East :** Land of Deepla, **West:** Road, **North:** Land of Lokya, **South:** Land of Kumar Goud

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client, M/s. Rubrick Constructions Private Limited, CIN - U70102TG2008PTC059346, a company registered under the Companies Act, 1956 having its registered office at Pardha's Picassa, 5th Floor, Plot No. 7 & 8, Durgam Cheruvu Road, Madhapur, Hyderabad -500081, who's Managing Director, Mr. D. Krishna Rao (holding on behalf of the Company) had lost the original property Link document bearing No. 2888 of 2022 dated 02-02-2022, duly registered before Sub Registrar of Assurances- Maheswaram, which is pertaining to the undivided share in Non-agricultural land/ Open Land admeasuring area 2600 Square Yards or equivalent to 2173.6 Sq. Mtrs., in Part of Survey Nos. 45, 46, 47 and 48, Situated at Mankhal Revenue Village under Thukkuguda Municipality, Maheshwaram Mandal, Ranga Reddy District, bounded by North: Land in Sy. No. 44, South : 30'-0" Wide Road, East: 120'-0" Wide Road, West: Land in Sy. No. 53 and Others, which belongs to Vendor / Landowner of my Client, while he was traveling on 20th March 2024 from Kompally to Madhapur. Upon reaching his office, he realised that the said document is missing.

If any person/s finds the said property link document bearing No. 2888 of 2022 dated 02-02-2022, duly registered before Sub Registrar of Assurances-Maheswaram, the same may be handed over to the undersigned as a law abiding citizen. Further the above said original document shall not be abused or mis-used or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my Client.

Hence, this Public notice.

**P. PAVAN KUMAR RAO,**
**For M/s SR Legal Partners,**
**Advocates & Legal Consultants**
4th Floor, Park View Edifice, Nandagiri Hills, Road No.1, Jubilee Hills, Hyderabad-500033, +91-40-48910484, pavanrao@srlegal.in

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client had entered into an agreement of Sale with Sri **Peddireddy Dastagiri Reddy,** Plot No. 729 and 728 each 266.66 sq yards or equivalent to 222.95sq mts Survey no 357/part 359,361,362,363,364 part in CSK Green Villas, Phase II situated at Farooqnagar village and Mandal, Rangareddy District, Telangana State - 509216.

Paid part of sale consideration if any person having any kind of claim right, title, and interest in the above said property may kindly contact the undersigned with all relevant documents within seven ( 7 ) days from the date of publication of this notice, failing which the transaction will be completed as per schedule and thereafter no claims and objection will be entertained in any manner whatsoever.

**Kurakula Babu Rao, Advocate**
**Flat no. 103, B block, Jal Vayu Towers, Lower Tank Bund Road, Hyderabad, Telangana-500080. Ph No. 7799489740**

**PUBLIC NOTICE**

General public is hereby inform that our client **SRI KADA CHAITANYA, S/o. Kada Kondala Rao,** Aged about 52 yrs., Occ: Business, R/o. Flat B 1402, Jayabheri The Peak, Nanakramguda Service Road, Near Narsingi, Gandipet (M), Kokapet, R.R. Dist., T.S.-500 075, have entered into an **Agreement of Sale** to purchase the part and parcel of the pieces of open **Plot No. 111, Ad. 500 Sq.yds. or 418.05 Sq.mtrs., in Survey No: 47/P, 48/P & 49/P, 56/P, (Final L.P. 25/LO/PLG/HMDA/2008, Dated 05-02-2019), Situated at Kothur (V), (G.P.) & (M), Mahabubnagar Dist., (Presently Ranga Reddy Dist.), T.S. from its Lawful Owner from Sri Chargundla Venkateshwarulu,** S/o. C.Ramachandraiah, Aged 68 years, Occ: Business, R/o. H.No: 19-892/A/30, Reddy Colony, Sri Laxmi Durga Residency, Miryalaguda, SK Digi School, Back Side, T.S-508 207, purchased through Regd. Sale Deed Doct. No: **1857/2019, Dated 12-02-2019,** Registered at SRO Shadnagar, Bounded as follows as per Document, **North:** Plot No. 112, **South:** Plot No. 110, **East:** Plot No. 120, **West:** 50'-0" wide Road and paid a substantial earnest amount towards part of sale consideration to him.

If any person or persons, Banks, Financial Institutions, Govt. Department public or private authorities, Etc., whomsoever having any objection/claim/right over the property for the said transaction may approach to our office along-with all relevant original documents, etc. within (7) days from the date of this publication. Thereafter, no claim or any body will be entered and our client will proceed for registration to complete the sale transaction.

Sd/- **M.Y. LAW FIRM & ASSOCIATES**
**M/s M.YADAIAH GOUD,** Advocate
Office at: 11-242, Opp. to MRO Office, Shamshabad Municipal, Ranga Reddy Dist., T.S.-501 218,
**Cell: 9182541234.**